**భారతీయ రిజర్వు బ్యాంకు**
**కేంద్ర కార్యాలయం**
**బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు అభివృద్ధి విభాగం**
**సెంటర్-1, వరల్డ్ ట్రేడ్ సెంటర్**
**కఫె పరేడ్, కొలాబ, ముంబాయి-400 005**

డిబిఒడి. డిఐఆర్.బిసి. 153/13.03.00/99-2000

మార్చి 23, 2000

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులన్నిటికీ
(ఆర్ఆర్బిలు మినహా)

మహాశయా,

**దేశీయ/ఎన్ఆర్ఇ/ఎఫ్సిఎన్ఆర్(బి) టర్మ్ డిపాజిట్ల మీద ఇచ్చే ఋణాల మీద వడ్డీ రేట్లు**

మా ఆదేశాలు డిబిఒడి సం. డిఐఆర్.బిసి.107/13.01.04/99, 108/13.0.09/99 తేది. అక్టోబర్ 29, 1999 చూడండి. ఈ ఆదేశాల ప్రకారం, డిపాజిటర్ల దేశీయ/ఎన్ఆర్ఇ /ఎన్సి ఎన్ ఆర్(బి) టెర్మ్ డిపాజిట్ల మీద వారికి మంజూరు చేసే ఋణాలమీద, వారి ప్రైమ్ లెండింగ్ రేటు (పిఎల్ఆర్) తో నిమిత్తం లేకుండా వడ్డీరేట్లను విధించే స్వేచ్ఛను బ్యాంకులకు ఇవ్వడమైనది. అయితే, కొన్ని సందర్భాలలో ప్రత్యేకంచి, మూడో పార్టీ డిపాజిట్ల మీద రూ. 2 లక్షలవరకు ఋణాల విషయంలో విధించే వడ్డీరేటు, డిపాజిటర్ సొంత డిపాజిట్ల మీద ఇచ్చే ఋణాల మీద కంటె తక్కువగా ఉందని గమనించడమైనది. తదనుగుణంగా, ఈ విషయాన్ని సమీక్షించడమైనది. సొంత డిపాజిట్ల మీద డిపాజిటర్లకు ఇచ్చే ఋణాల విషయంలో ఇటీవల చేసినట్లుగానే, మూడోపార్టీ డిపాజిట్లమీద రూ. 2 లక్షల వరకు ఋణాల విషయంలో, తగిన రేట్లలో వడ్డీ విధించే విచక్షణాధికారాన్ని బ్యాంకులకు ఇవ్వాలని నిర్ణయించడమైనది. తమ ప్రైమ్ లెండింగ్ రేటు (పిఎల్ఆర్)తో సంబంధం లేకుండా రూ. 2లక్షల వరకు గల అలాటి ఋణాల మీద వడ్డీ విధించే స్వేచ్ఛ ఇప్పుడు బ్యాంకులకు ఉంటుంది. అయితే, మూడోపార్టీ డిపాజిట్ల మీద రూ. 2 లక్షలకు పైబడి ఇచ్చే ఋణాల మీద వడ్డీరేటు, ఎప్పటికప్పుడు, భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసే ఋణాల మీద వడ్డీరేట్లకు సంబంధించిన ఆదేశాల ప్రకారం నిర్ధారించవలసి ఉన్న విధానం కొనసాగుతుంది.

2. తదనుగుణంగా, సవరించిన ఆదేశం డిబిఒడి.సం.డిఐఆర్.బిసి. 151/152/13.03.00 /99/2000 తేది మార్చి 23, 2000 జతచేయడమైనది.

3. పర్యవసానమైన కింది సవరణలను సూచనల మాన్యువల్ సం.-1, భాగం-1లో చేర్చవలసి ఉంటుంది.

i. ప్రస్తుతం ఉన్న పేరాగ్రాఫ్ 9.vi.1., క్లాజు (2), సబ్-క్లాజు (బి)ని జతచేసిన స్లిప్-10 ప్రకారం సవరించవలసి ఉంటుంది.

ii. ప్రస్తుతం ఉన్న పేరాగ్రాఫ్ 9.vi.2., క్లాజు (2) (బి), సబ్ - క్లాజు (బి)ని, జతచేసిన స్లిప్-11 ప్రకారం సవరించవలసి ఉంటుంది.

iii. ప్రస్తుతం ఉన్న పేరాగ్రాఫ్ 9.vi.2., క్లాజు (3) (బి), సబ్‌క్లాజు (బి) ని, జతచేసిన స్లిప్ 12 ప్రకారం సవరించవలసి ఉంటుంది.

4. ఈ లేఖ ముట్టినట్లు తెలియజేయండి.

మీ విశ్వసనీయుడు

(పి.వి. సుబ్బారావు)

చీఫ్ జనరల్ మేనేజర్

జతపరచినవి: పైన పేర్కొన్నవి

---

డిబిఒడి సం. డిఐఆర్.బిసి. 151/13.03.00/99-2000 మార్చి 23, 2000

**డిపాజిట్ల మీద వడ్డీ రేట్లు**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949, 21,35ఎ సెక్షన్‌లు ద్వారా మరియు డిసెంబర్ 27, 1985నాటి దాని ఆదేశకం డిబిఒడి నం. డిఐఆర్. బిసి. 151/సి. 347-85 పాక్షిక సవరణలోనూ సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, భారతీయ రిజర్వు బ్యాంకు, ప్రజా ప్రయోజనం దృష్ట్యా, ఆ విధంగా చేయడం అవసరమనీ ప్రయోజనకరమనీ సంతృప్తి చెందినమీదట, తక్షణం, కిందివిధంగా పేరా గ్రాఫ్ 11, సబ్‌క్లాజు (బి) ని సవరించాలని ఆదేశించింది.

‘(బి) పైన పేర్కొన్న సబ్‌క్లాజు (ఎ) లోని (1) నుంచి (4) వరకు గల అంశాల స్వభావంలోకి రాని టర్మ్ డిపాజిట్ మీద ఋణం మంజూరు చేసినప్పుడు

1. రూ. 2 లక్షల వరకు ఋణాలకు ప్రైమ్ లెండింగ్ రేటుతో సంబంధంలేకుండా వడ్డీరేట్లు విధించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.
2. ఋణం రూ. 2 లక్షలకు మించినట్లయితే, విధించదగిన వడ్డీ, ఎప్పటికప్పుడు ఋణాల మీద వడ్డీ రేట్లకు సంబంధించి జారీ చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశం ప్రకారం నిర్ణయించిన రేటు ఉండాలి.’

ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, ఆదేశకం డిబిఒడి సం. డిఐఆర్. బిసి. 151/సి. 347/85, తేది డిసెంబర్ 27, 1985 ఏ మార్పులేకుండా కొనసాగుతుంది.

(జి.పి. మునియప్పన్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

---

డిబిఒడి సం. డిఐఆర్.బిసి. 152/13.03.00/99-2000 మార్చి 23, 2000

**విదేశీకరెన్సీ (ప్రవాస) ఖాతాల (బ్యాంకుల) పథకం**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949, సెక్షన్ 21 మరియు సెక్షన్ 35ఎ ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని భారతీయ రిజర్వు బ్యాంకు ప్రజాప్రయోజనం దృష్ట్యా ఆ విధంగా చేయడం అవసరమనీ ప్రయోజనకరమనీ సంతృప్తి పడినమీదట, ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, ఏప్రిల్ 29, 1993 నాటి బ్యాంకు ఆదేశకం డిబిఒడి నెం.బిసి. 115/13.01.09/93లో ప్రస్తుతం ఉన్న క్లాజు (8), సబ్‌క్లాజు (బి) స్థానంలో తక్షణం కింది క్లాజును చేర్చాలని ఆదేశించడమైంది.

'(బి) పైన పేర్కొన్న సబ్‌క్లాజు (ఎ) లో పేర్కొన్న అంశాల స్వభావంలోకిరాని టర్మ్ డిపాజిట్ మీద ఋణం మంజూరు చేసినప్పుడు

1. రూ. 2 లక్షల వరకు ఋణాలకు ప్రైమ్ లెండింగ్ రేటుతో సంబంధంలేకుండా వడ్డీరేట్లు విధించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.
2. ఋణం రూ. 2 లక్షలకు మించినట్లయితే, విధించదగిన వడ్డీ, ఎప్పటికప్పుడు ఋణాల మీద వడ్డీ రేట్లకు సంబంధించి జారీ చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశం ప్రకారం నిర్ణయించిన రేటు ఉండాలి.'

ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, ఏప్రిల్ 29, 1993వ తేదీ నాటి ఆదేశకం డిబిఒడి నం. బిసి. 115/13:01:09-93 లోని ఇతర నిబంధనల మార్పులేకుండా అలాగే ఉంటాయి.

(జి.పి. మునియప్పన్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

---

**స్లిప్-10**

(అధ్యాయం 9 సూచనల మాన్యువల్,

డిబిఒడి, డిబిఎస్. ఐఇసిడి

డిఐఆర్.బిసి. 151/2000

9.vi.1(ii)

'(బి) పైన పేర్కొన్న సబ్‌క్లాజు (ఎ) లోని (1) నుంచి (4) వరకు గల అంశాల స్వభావంలోకి రాని, టర్మ్ డిపాజిట్ మీద ఋణం మంజూరు చేసినప్పుడు

1. రూ. 2 లక్షల వరకు ఋణాలకు ప్రైమ్ లెండింగ్ రేటుతో సంబంధంలేకుండా వడ్డీ రేట్లు విధించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.
2. ఋణం రూ. 2 లక్షలకు మించినట్లయితే, విధించదగిన వడ్డీ, ఎప్పటికప్పుడు ఋణాల మీద వడ్డీ రేట్లకు సంబంధించి జారీ చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశం ప్రకారం నిర్ణయించిన రేటు ఉండాలి.'

-----------------------------------------------------------

**స్లిప్-11**

9.vi.(ii)(b)

(అధ్యాయం-9, సూచనలు మాన్యువల్

డిజిఒడి, డిబిఎస్. ఐఇసిడి

డివి ఆర్. బిసి. 151/2000

'(బి) పైన పేర్కొన్న సబ్‌క్లాజు (ఎ) లోని (1) నుంచి (4) వరకు గల అంశాల స్వభావంలోకి రాని, టర్మ్ డిపాజిట్ మీద ఋణం మంజూరు చేసినప్పుడు

1. రూ. 2 లక్షల వరకు ఋణాలకు ప్రైమ్ లెండింగ్ రేటుతో సంబంధంలేకుండా వడ్డీ రేట్లు విధించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.
2. ఋణం రూ. 2 లక్షలకు మించినట్లయితే, విధించదగిన వడ్డీ, ఎప్పటికప్పుడు ఋణాల మీద వడ్డీ రేట్లకు సంబంధించి జారీ చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశం ప్రకారం నిర్ణయించిన రేటు ఉండాలి.'

-----------------------------------------------------------

**స్లిప్-12**

9.vi.2(iii)(b)

(అధ్యాయం-9, సూచనలు మాన్యువల్

డిజిఒడి, డిబిఎస్. ఐఇసిడి

డివి ఆర్. బిసి. 152/2000

‘(బి) పైన పేర్కొన్న సబ్‌క్లాజు (ఎ) లోని (1) నుంచి (4) వరకు గల అంశాల స్వభావంలోకి రాని, టర్మ్ డిపాజిట్ మీద ఋణం మంజూరు చేసినప్పుడు

1. రూ. 2 లక్షల వరకు ఋణాలకు ప్రైమ్ లెండింగ్ రేటుతో సంబంధంలేకుండా వడ్డీరేట్లు విధించే స్వేచ్ఛ బ్యాంకులకు ఉంటుంది.
2. ఋణం రూ. 2 లక్షలకు మించినట్లయితే, విధించదగిన వడ్డీ, ఎప్పటికప్పుడు ఋణాల మీద వడ్డీ రేట్లకు సంబంధించి జారీ చేసిన భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశం ప్రకారం నిర్ణయించిన రేటు ఉండాలి.’